నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023 | WANAPARTHY | పేజీలు PAGES : 12

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నజర్

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి
- వనపర్తి ఎస్పీ రక్షితా మూర్తి
- గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లో కేంద్రాల పరిశీలన

8



ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కరచాలనం చేస్తున్న మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

## గులాబీ జోష్

- బీఆర్ఎస్‌లోకి నాగం జనార్దన్‌రెడ్డి
- సీఎం కేసీఆర్ సమక్షంలో చేరిక
- రాజకీయ చతురతకు మారుపేరు..
- కందనూలులో ఇక కారుదే జోరు
- ఎన్నికల వేళ ప్రగతి ప్రదాత వ్యూహం
- మర్రి గెలుపు ఇక నల్లేరుపై నడకే..

4

మాజీ మంత్రి, సీనియర్ నేత డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ప్యారాచూట్ నాయకులకు టికెట్లు ఇస్తూ మోసం చేసిన కాంగ్రెస్ విధానాలపై భగ్గుమన్న ఆయన మంగళవారం సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాజకీయ చతురతకు మారుపేరుగా నిలిచిన సీనియర్ నేత గులాబీ గూటికి చేరడంతో కందనూలులో హ్యాట్రిక్ విజయం ఖాయం కానుండగా.. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గెలుపు ఇక నల్లేరుపై నడకగా మారనున్నది. నాగంతో కలిసి నడిచేందుకు సిద్ధమని, ఆయన అనుచరులను తన సోదరుల్లా భావిస్తానని ఎమ్మెల్యే మర్రి స్పష్టం చేసిన విషయం విదితమే. నాగం బీఆర్ఎస్‌లో చేరకుండా చివరిదాకా ప్రయత్నం చేసిన కాంగ్రెస్ నాయకులకు ఈ నిర్ణయం అశనిపాతంలా మారింది. నాగం 'కారు' ఎక్కడంతో కాంగ్రెస్‌లో నిస్తేజం నెలకొనగా.. గులాబీ పార్టీలో జోష్ నెలకొన్నది.

*- నాగర్‌కర్నూల్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)*

బీజేపీకి బీటలు పడుతున్నాయి. మొదటి విడుతలో కొందరికే టికెట్లు కేటాయించగా.. సీట్లు దక్కని వారిలో అసమ్మతి జ్వాల రాజుకున్నది. ఇంకా రెండో విడుత ప్రకటించకపోవడంతో ఉమ్మడి జిల్లాలోని ఆశావహుల్లో టెన్షన్ నెలకొన్నది. అయితే ఎవరన్నా ఇతర పార్టీల అసంతృప్తి నేతలు వస్తారేమోనన్న ఆశతో ఇంకా టికెట్లను ఖరారు చేయడం లేదు. అయితే ఏ ఒక్క నాయకుడు కమలం వైపు కన్నెత్తి చూడటం లేదు. ఉన్న బీసీ నేతలు సైతం పార్టీ పోకడ నచ్చక ఇతర పార్టీలకు జంప్ అవుతున్నారు. దీనికి తోడు పాలమూరు టికెట్‌ను మాజీ ఎంపీ కొడుక్కి కేటాయించడంతో సీనియర్లు ఖంగుతున్నారు. గద్వాల నుంచి పోటీపై ఇంకా అనిశ్చితి తొలగలేదు. ఇక డీకే అరుణ, జితేందర్‌రెడ్డి తీరు 'ఎవరికి వారే యమునా తీరే'.. అన్న చందంగా తయారైంది. ఓ వైపు బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తుండగా.. కమలంలో కల్లోలం మొదలైంది. గత ఎన్నికల ఫలితాలన్నా వస్తాయో.. లేదోనన్న అయోమయం క్యాడర్‌లో నెలకొన్నది.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

- గద్వాల నుంచి పోటీపై తొలగని అనిశ్చితి
- డీకే, జితేందర్ ఎవరికి వారే యమునా తీరే..
- గత ఫలితాలు వస్తాయో.. లేదోనన్న అనుమానం
- బీఆర్ఎస్ దూకుడుకు కమలంలో కల్లోలం

# కమలం.. కకావికలం



- బీజేపీలో ఇంకా ఖరారుకాని టికెట్లు
- ఉమ్మడి జిల్లాలోని ఆశావహుల్లో టెన్షన్
- ప్యారాచూట్ నేతల కోసం ఎదురుచూపు
- కన్నెత్తి చూడని ఇతర పార్టీల నాయకులు
- కమలం నేతల పోకడ నచ్చక బీసీ నేతల జంప్
- పాలమూరు టికెట్ మాజీ ఎంపీ కొడుకుకు కేటాయించడంతో ఖంగుతున్న సీనియర్లు

వివరాలు 4లో..

## దేశ సమగ్రతకు ప్రతిపౌరుడూ పాటుపడాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి
- జాతీయ సమైక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ

8



జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## బీఆర్ఎస్‌కే జై..



వనపర్తి పట్టణ వ్యూ

- 2018లో ఎగిరిన గులాబీ జెండా
- ప్రగతికి మలుపుగా నిరంజన్‌రెడ్డి గెలుపు
- వనపర్తిలో కాంగ్రెస్ కోటకు బీటలు
- నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు
- సాగునీటిని పుష్కలం చేసిన మంత్రి
- రోజురోజుకూ ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ

4

వనపర్తిలో కాంగ్రెస్ కోటకు బీటలు పడ్డాయి.. సిగ్మెంట్ నుంచి 16 మార్లు ఎన్నికలు జరగగా 11 సార్లు హస్తం పార్టీ, నాలుగు సార్లు టీడీపీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచారు. 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గెలుపుతో అభివృద్ధికి బాటలు వేశారు. గత పాలనలో నియోజకవర్గంలో మరుగున పడిన ప్రగతి పరుగులు పెట్టింది.. ఎంజీకేఎల్ఐ, మినీ లిఫ్టులతో సాగునీరు పుష్కలమైంది. దీంతో మెట్ట భూముల్లో సైతం సాగునీరు పారించి నీళ్ల నిరంజన్‌గా పేరొందారు. పల్లెనిద్ర, సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సహపంక్తి భోజనాలు.. ఇలా నిత్యం మమేకమవుతుండడంతో జనాదరణ పెరిగింది. సీఎం కేసీఆర్‌పై ప్రేమ.. జరిగిన అభివృద్ధిని చూసి ఓటర్లు బీఆర్ఎస్‌కు జై కొడుతుండగా.. ఈసారి కారు గెలుపు లాంఛనమే అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

*-వనపర్తి, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)*